



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 12 మే 2025 పేజీలు 11


## భారత సైన్యానికి ప్రతి ఒక్కరు

# అండగా ఉండాలి

- “సైనిక సంఘీభావ ర్యాలీకి నలమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చారు”
- “మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి”





బాలాపూర్ మేజర్ న్యూస్ (మే 10): సైన్యం కోసం దేశం కోసం మనమందరం కలిసి నడుద్దాం పాకిస్తాన్ లో జరుగుతున్న పోరులో ప్రతి భారతీయుడు భారత సైన్యానికి అండగా ఉంటూ మన ఐక్యతను చాటాలని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఎం సి అంబేద్కర్ విగ్రహం నుండి బాలాపూర్ చౌరస్తా వరకు జరిగిన సైనిక సంఘీభావ ర్యాలీలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పహల్గామ్ లో దేశ పౌరులపై కాల్పులు జరిపి హత్య చేసిన దుర్ఘటనకు ప్రతీకారంగా భారత సైన్యం చేసిన మెసేజ్ దాడి ప్రతి భారతీయుడికి గర్వకారణం అన్నారు. ప్రజలంతా కులమత ప్రాంతాల కతీతంగా సైనికులకు అండగా ఉండాలని సబితా రెడ్డి సూచించారు. ప్రపంచ దేశాల మద్దతు కూడా మన అండగా ఉండడం సంతోషకరమన్నారు. ఆపరేషన్ సింధూరు పేరుతో పాకిస్తాన్లగ్రస్తావరాలు కూల్చిన భారత సైన్యానికి యావత్ భారతదేశం తరఫున సెల్యూట్ చేస్తూ జైహింద్ జై భారత్ జై భారత్ అని నినాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, మీర్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, కందుకూరు అధ్యక్షులు జయేందర్, మహేశ్వరం అధ్యక్షులు రాజు నాయక్, జలపల్లి సరూర్నగర్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, పలువురుప్రజా ప్రతినిధులు బడంగ్ పేట్ మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై, జై జవాన్ జై కిసాన్ అంటూ, దారి వెంట నినాదాలు చేశారు.

## నేడు జిల్లాలో మంత్రి దామోదర పర్యటన...

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 11):నేడు జిల్లాలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పర్యటన కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారుల సూచించారు. నేడు జిల్లాలో పరిగి, వికారాబాద్ లలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ పర్యటనలో భాగంగా చేపట్టాల్సిన వివిధ అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో ఆదివారం మధ్యాహ్నం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలను వివరిస్తూ మొదటగా మంత్రి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు పరిగి పట్టణ కేంద్రంలో వంద పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు భూమి పూజ నిర్వహించడం జరుగుతుందని అనంతరం మధ్యాహ్నం వికారాబాద్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య అధికారులతో ఆసుపత్రుల పనితీరు, సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రారంభోత్సవం గావిస్తారని కలెక్టర్ తెలిపారు. టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు కొండంత అండ...



### టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

శామీర్ పేట,మేజర్ న్యూస్(మే11) ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు కొండంత అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. ఆదివారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాల్ కు చెందిన తలగామ గోపాల్ కి రూ.32 వేల ఐదు వందలు, బాబా కూడా కు చెందిన దాసరి బల్వంత్ రెడ్డి లకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....

రాష్ట్ర ప్రజలందరూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రామాలయ ధర్మకర్త గుడిసెని రామకృష్ణ, నాయకులు బాణాల భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరిపై భగవంతుడి ఆశీస్సులు ఉండాలి : వర్టెక్స్ వర్మ



కూకట్ పల్లి మేజర్ న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధి శ్రీనివాస కాలనీ పర్వతవర్ధని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి సహిత శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రముఖ భవన నిర్మాణ సంస్థ వర్టెక్స్ అధినేత వేగేశ్న వెంకటరాయ వర్మ (వర్టెక్స్ వర్మ), ధర్మపత్ని లక్ష్మీకుమారి దంపతులు నూతనంగా నిర్మించిన మహా మండపం, రాజగోపురం శిఖర ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు, కాలనీవాసుల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వర్టెక్స్ వర్మ, లక్ష్మీకుమారి దంపతులు మహోత్సవాల్లో శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించి రాజగోపురం శిఖర ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా వర్టెక్స్ వర్మ మాట్లాడుతూ ప్రజలందరిపై భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకున్నట్లు అన్నారు. పాడిపంటలతో ఉభయ తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మహా మండపం, నూతన రాజగోపురం నిర్మాణపు దాత వేగేశ్న వెంకటరాయ వర్మ (వర్టెక్స్ వర్మ), ధర్మపత్ని లక్ష్మీకుమారి దంపతులకు కాలనీవాసులు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు శనగవరపు యశ్వంత్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు జరిగాయి. హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు, పెద్దసంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# చర్లపల్లిలో రేస్కు చేసి వృద్ధురాలిని కాపాడిన ఫైరేస్టేషన్ సిబ్బంది

## సిబ్బందిని అభినందించిన అధికారులు, కాలనీవాసులు

కాప్రా : మేజర్ న్యూస్ ఆపదలో ఉన్న ప్రజలకు సేవలు అందించేందుకు అగ్నిమాపకశాఖ ఎప్పుడు ముందుంటుందని చర్లపల్లి ఫైర్ స్టేషన్ అధికారి కె.చంద్రశేఖర్ తెలిపారు. అపదలో ఉన్న వృద్ధురాలును రెస్కు చేసి చర్లపల్లి ఫైర్ స్టేషన్ సిబ్బంది కాపాడారు. వివరాల్లోకి వెలితే చర్లపల్లి శిల్పానగర్ కాలనీలో జానకి(72) పిల్లలు విదేశాల్లో ఉండటంతో అపార్ట్మెంట్లో 5వ అంతస్తులో ఒంటరిగా ఉంటుంది. శనివారం గదిలోకి వెల్లిన జానకి డోర్ లాక్ చేసుకుని తన పని చేసుకుంటుండగా కాలుకు దెబ్బ తగిలి గదిలో పడి ఉంది. డోర్ గడియ తీయలేక బయటకు రాలేక ఒంటరిగా ఉండిపోయింది. పక్కన ఉన్నవాళ్లకు ఫోన్ చేసి తన పరిస్థితిని వివరించింది. కాలనీవాసులు చర్లపల్లి ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ అధికారి చంద్రశేఖర్ అధ్వర్యంలో సిబ్బంది అపార్ట్మెంట్ వద్దకు చేరుకుని రేస్కు చేసి గది వెనక నుంచి లోనికి వెల్లి వృద్ధురాలిని బయటకు తీసుకువచ్చారు. రిస్క్యూ చేసిన ఫైర్ మెన్ నవాజ్ రెడ్డి, శ్రీనివాస్, మురిగేనష్, డ్రైవర్ అపరేటర్ నవీన్ రెడ్డి, హోంగార్డ్ సంజయ్ లను కాలనీవాసులు, ఫైర్ అధికకారులు అభినందంచారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు కొండవీటి గురునాథ్‌రెడ్డి జీవిత చరిత్ర 'అలుపెరుగని యోధుడు గురునాథుడు'...!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణరైతాంగ సాయుధ పోరాటయోధుడు కొండవీటి గురునాథ్‌రెడ్డి.కమ్యూనిస్టులు కూడా అంతగాప్రచారం చేయలేదు.తన చరిత్రను, ప్రచారాన్ని కూడా ఈ యోధుడు ఎన్నడూ కోరుకోకపోవడం విశేషం.శాసన సభ్యునిగా కూడా ప్రజామోదంతో అసెంబ్లీ లో ప్రవేశించడం మరో విశేషం.సైన్స్ ఆరాధకునిగా,పరిశోధకునిగా సొంతగా ప్రతిభ చాటాడు. గ్రంథాలయ ఉద్యమకారుడు కూడా.కమ్యూనిస్టు ఉద్యమకారులకు స్ఫూర్తిగా కొండవీటి సోదరులు కీర్తిపొందారు.సంపూర్ణజీవితం జీవించి గొప్పప్రజాజీవితాన్ని మనకు చరిత్రగా అందించారు. ఈ చరిత్రను ఓ సంపాదకురాలిగా,రచయిత్రిగా గ్రంథస్తం చేసారు సీనియర్ జర్నలిస్టు డా.షేక్‌హసీనా. కమ్యూనిస్టులు రాసుకోని చరిత్రను వెలికితీసి పుస్తకంగా తీసుకువచ్చారు ఈ జర్నలిస్టు,కుటుంబసభుయల సహకారంతో ఈ విజయం సాధ్యమయింది. 180పేజీల్లో12 అధ్యాయాలతో,అపురూపమైన ఫోటోలతో ఎంతో చక్కగా తీర్చిదిద్దిన ఈ పుస్తకం ఉద్యమకారులకు స్ఫూర్తినిస్తుంది. మనకు తెలియని మన యోధుని చరిత్రను ఓ సారి తెలుసుకున్నట్లవుతుంది. ఎంతోకాలంగా కొండవీటి కుటుంబసభ్యులు ఎదురుచూస్తున్న ఈ చరిత్రపుస్తకంగా మనముందుకు రావడం విశేషం!

# వట్టినాగులపల్లిలో ప్రజలకు అండగా ఉంటాం : బ్యాగరి విష్ణువర్ధన్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 11): వట్టినాగులపల్లిలో ప్రజలకు తన వంతుగా అండగా ఉంటానని బ్యాగరి విష్ణువర్ధన్ అన్నారు. వట్టినాగులపల్లికి చెందిన దార అంతయ్య, సుమిత్ర కుమార్తెల వివాహానికి విష్ణువర్ధన్ తమ వంతుగా సహాయంగా పుస్తె మెట్టెలు అందజేశారు. అనంతరం బ్యాగరి విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. పేదలకు స్థానికంగా అండగా నిలుస్తున్నామని వివరించారు.

# నేటి పొదుపు రేపటి భవిష్యత్‌కు మదుపు

★నవ కార్మిక ప్రగతి సొసైటి పొదుపు సంఘం 13 వార్షికోత్సవం




జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( మే 11): పొదుపు చేయడ ంతో రేపటి భవిష్యత్‌కు పెట్టుబడిగా తయారు అవుతుందని, తమ ఆర్థిక అవసరాలు తీరి ఇతర ఉపయోగాలు ఆసరగా నిలుస్తుంది. జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ నవ కార్మిక ప్రగతి సొసైటీ పొదుపు సంఘం 13 వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా ఉదయం భారతమాత విగ్రహనికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం సభను ఉద్దేశించి సభ్యులు ప్రసంగించారు. సొసైటి వార్షిక నివేదిక కార్యక్రమాలపై చర్చ సూచనలు సలహాలు తీసుకున్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. సంఘంలో సభ్యుల సభ్యత్వం,పొదుపులు, రికవరి, అప్పులు, ప్రత్యేక అప్పులు, వడ్డీలు, ఆలస్య రుసుము విపత్ సహాయ నిధి, 65 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్, భీమా వంటి అంశాలు, సంఘంలో సభ్యులుగా ఉండి మరణిస్తే దహాక సంస్కారాలకు 9 వేల రూపాలు,4 వందల రూపాయలు పెన్షన్, నవకళ్యాణ జ్యోతి కింద పెళ్ళయిన అమ్మాయికి 18 వందల 16 ఇవ్వడం జరుగుతుందని సభ్యులు వివరించారు. కార్యక్రమంలో వ్యవస్థాపక,ప్రస్తుత అధ్యక్షులు నవాబ్‌పేట్ అంజనేయులు, సలహదారులు రావులగల యాదగిరి, ఉపాధ్యక్షురాలు ఇక్కె సత్తమ్మ, కార్యదర్శి నర్సింహ యాదవ్, కోశాధికారి బాస శంకర్ పాలకవర్గం మహేష్ కుమార్, స్వరూప, చంద్రశేఖర్, వి.అంజనేయులు, కృష్ణ, బుడుముల కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

# మాతృ దినోత్సవ శుభాకాంక్షలు

"మాజీ మంత్రి శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి"



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 11): మహేశ్వరం నియోజ కవర్గం లోని మీర్ పేట్ మున్సి పల్ కార్పొరేషన్ పరిధి లోని చందన చెరువు పై మాతృ దినోత్సవాన్ని పురస్క రించుకొని రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హృదయపూర్వకంగా మాతృ మూర్తులకు మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నాడు ఆమె కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడారు... స్త్రీ తన ప్రాణాన్ని పణంగా పెట్టి మరో జీవికి జన్మనిస్తుందని, అమ్మకు ఎవరైనా ఆవేదన కలిగించవద్దని కోరారు. తల్లి అనేది ప్రతి మనిషి జీవితంలో వెలకట్టలేని పాత్ర అని తల్లి ప్రేమ త్యాగం సార్వకాలికం అని తెలిపారు. ప్రతి తల్లికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నాయకురాలు స్థానిక నాయకులు పాల్గొన్నారు మహిళా శక్తిని గౌరవించే ఈ అర్థవంతమైన వేడుక అందరిని ఆకట్టుకుందినీ పలువురు కొనియాడారు.

# గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

## ◆బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్



ద్వితీయ బహుమతిని అందిస్తున్న వెంకటేష్ ముదిరాజ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 11)** గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తామని యువత చదువుతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడారంగంలో రాణించిన చాలామంది స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగి ఉన్నారని కుల్కచర్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద కళాశాల క్రీడా ప్రాంగణంలో శివాజీ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డబల్ వికెట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొని నిర్వాహకులకు కుల్కచర్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ రూ.5 వేల ద్వితీయ బహుమతి కోసం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, చంద్రలింగం, నిర్వాహకులు గుడాల రమేష్, రవి, సిహెచ్ తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, మండల ఉపాధ్యక్షులు కొండ ఆంజనేయులు, స్వామి, మురళి, ప్రశాంత్, శివ, సంతోష్, బాలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు లో జరిగిన శుభ కార్యల్లో పాల్గొన్న "బుయ్యని "ఫ్యామిలీ....

### ◆పలువురితో కలిసి పాల్గొన్న బుయ్యని



వేడుకల్లో పాల్గొన్నబుయ్యని దంపతులు

**తాండూరు, మేజర్ న్యూస్(మే 11 ):**

తాండూరు పట్టణంలోని పలు చోట్ల ఆదివారం నాడు జరిగిన శుభ కార్యక్రమాలల్లో తాండూరు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మరియు ఆర్ బి ఓ ఎల్ ఫ్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, ఆయన సతీమణి ఐన సరళ శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు, పట్టణంలోని వివిధ పంక్షన్ హల్స్ లల్లో జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వాదించారు, ఉదయం నుంచి సాయంత్రం వరకు వారు బిజీ బిజీ గా గడిపారు. ఆత్మీయులు, సన్నిహితుల, పిలుపు మేరకు శుభ వేడుకలకు హాజరైనారు. ఈ కార్యక్రమలల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు బంటు వేణుగోపాల్, బాతుల నాగు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట చెరువులో మహిళ మృతదేహం లభ్యం

**శామీర్ పేట మేజర్ న్యూస్, (మే11) :**



శామీర్ పేట చెరువులో ఓ మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగు చూసింది. సీఐ శ్రీనాథ్ కథనం ప్రకారం వివరాలు. .... రసూల్ పుర కు చెందిన కాయితపురం సుశీల( 60), గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో భాధ పడుతుంది. శని వారం పనికి వెళ్తున్నానని బయటకు వెళ్లిన ఆమె మృతదేహం ఆదివారం శామీర్ పేట్ చెరువులో కనిపించింది. మృతురాలి కొడుకు రాజలింగం పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనాథ్ తెలిపారు.

## వివిధ శుభకార్యక్రమలల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం....

### ◆పలువురితో కలిసి పాల్గొన్న పట్నం

**తాండూరు, మేజర్ న్యూస్(మే 11):**



వేడుకల్లో పాల్గొన్న పట్నం.

తాండూరు పట్టణంలోని పలుచోట్ల ఆదివారం నాడు జరిగిన వివిధ శుభ కార్యక్రమాలల్లో ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు నేతలు, తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అనేక కార్యక్రమాలల్లో పాల్గొని బిజీ బిజీగా గడిపారు. ముందుగా పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హల్ లో జరిగిన తాండూరు మండలం గౌతపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నేత రాజప్ప గౌడ్ కూతురు అంజలి, బషీరాబాద్ మండలం గోటిక కుర్దు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నేత అనంతయ్య గౌడ్ కుమారుడు మహేష్ గౌడ్ ల వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా నూతన వదువరులైన అంజలి,మహేష్ గౌడ్ లను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమలల్లో నేతలు పురుషోత్తం రావు, అరవింద్ రెడ్డి,రాజప్ప గౌడ్, అనంతయ్య గౌడ్,రఘు, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో నెమలి మృతి..

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 11)**



కుక్కల దాడిలో మృతి చెందిన నెమలి

కుక్కల దాడిలో నెమలి మృతి చెందిన సంఘటన ఆదివారం కుల్కచర్ల మండలం పరిధిలోని రాం నగర్ లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం... గొల్ల రాంచంద్రయ్య పొలంలో నెమలిని కొన్ని వీధి కుక్కులు వెంబడించి గాయ పరిచాయి. అక్కడే ఉన్న రాంచంద్రయ్య కొన ఊపిరిలో ఉన్న నెమలిని కాపాడి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు అప్పటికే నెమలి మృతి చెంది నట్లు తెలిపారు. దీంతో పక్కనే ఉన్న పొలంలో అంత్యక్రియలు నిర్వహించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పలువురు నేతలు



నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ జడ్పీటీసీ

**యాలాల,మేజర్ న్యూస్(మే 11):**

మండలంలోని జుంటుపల్లి మాజీ సర్పంచ్,ఎంపీటీసీ స్వరూపరాణి వెంకట్ రెడ్డి దంపతుల కుమారుడు రామకృష్ణ రెడ్డి - మహేశ్వరీ వివాహ వేడుకలు ఆదివారం కొడంగల్ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీశైల్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్,హన్మంత్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,డాక్టర్ రవీందర్ రావు, హన్మంత్ రావు,నారాయణ రెడ్డి వెంకట్ రాములు ఎఫ్ఎస్ గిరి పూణే,శేఖర్ రెడ్డి,బషీరాబాద్ బిఆర్ఎస్ అధ్యక్షులు రాజు,ప్రకాష్ గౌడ్,నారాయణ, మహేందర్,తదితరులు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

## ఎంసెట్ ఫలితా ల్లో సత్తా చాటిన అభినవ్ రెడ్డి .....

◆రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించిన అభినవ్

◆అభినవ్ కు ప్రశంశల వెల్లువ



ర్యాంక్ సాధించిన అభినవ్ రెడ్డి.

**తాండూరు,మేజర్ న్యూస్ (మే 11):**

తాండూరు పట్టణానికి చెందిన అభినవ్ రెడ్డి అనే విద్యార్థి ఎంసెట్ ఫలితా ల్లో రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించారు. ఆదివారం నాడు విడుదలైన ఎంసెట్ ఫలితా ల్లో రాష్ట్ర స్థాయిలో 447 వ ర్యాంక్ సాధించారు. తాండూరు మండలం చిట్టీ ఘనపూర్ గ్రామంలో ప్రభుత్వపాఠశాల లో ప్రధాన ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న నర్సిరెడ్డి కుమారుడైన అభినవ్ రెడ్డి మంచి ర్యాంక్ సాధించారు ఈ సందర్బంగా అభినవ్ రెడ్డి ని, ఆయన తల్లీ తండ్రిని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఆయన సోదరుడైన శ్రీనివాస్ రెడ్డి, తో పాటు అభినవ్ తాత మాజీ డీసీసీబీ చెర్మన్ లక్ష్మరెడ్డి, వారి బంధువులు, మిత్రులు, అభినందించారు.

## పెండ్లి వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ సంపత్ కుమార్

**తాండూరు మేజర్ న్యూస్ :(మే 11)**

తాండూరు పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్, మరియు కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నేత ఐన డాక్టర్ సంపత్ కుమార్ ఆదివారం నాడు తాండూరు టౌన్ లో జరిగిన వివిధ శుభ కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు, తదితరులతో కలిసి ఆయన పెండ్లి వేడుకల్లో పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వాదించారు, పట్టణంలోని వినాయక పంక్షన్ హల్ లో జరిగిన గౌతపూర్ గ్రామానికి చెందిన రాజప్ప గౌడ్ కూతురు గోటిక కుర్దు గ్రామానికి చెందిన అనంతయ్య గౌడ్ కొడుకు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో పలువురు నేతలు, తదితరులు పాల్గొన్నారు



వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ సంపత్

## ఆర్కపల్లి శివారులో

# అసలేం జరుగుతోంది..?

▶▶ 282, 244, 245, 246 సర్వే నెంబర్లలో వెంచర్ చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చిన బ్రోచర్లు – తమ భూములను ఎవరికి అమ్మలేదంటున్న రైతులు ▶▶ గతంలో ప్రభుత్వం కులవృత్తిదారులకి ఇచ్చిన ఇనాం భూముల్లో మచ్చుకైనా కానరాని వెంచర్ ఆనవాళ్ళు ▶▶ బోగస్ బ్రోచర్లతో మోసం చేయజూస్తున్న రియాల్టర్లపై చర్యలకు రెవెన్యూ, పోలీసు అధికారులను ఆశ్రయించిన ఆయా భూములు సాగుచేసుకుంటున్న రైతులు



వెంచర్ ఏర్పాటుచేసినట్లు వెలుగుచూసిన బోగస్ బ్రోచర్

మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 11): మాడ్గుల మండలం ఆర్కపల్లి రెవెన్యూ శివారు సర్వే నెంబర్లు 282, 244, 245, 246లలో కులవృత్తిదారులకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన సుమారు 35ఎకరాల ఇనాం భూముల్లో వెంచర్ ఏర్పాటుచేస్తున్నట్లు హైద్రాబాద్‌లోని ఓ రియల్ ఎస్టేట్ సంస్థకు చెందిన అందమైన బ్రోచర్లు, లేఅవుట్ స్థానికంగా కలకలం రేపిన విషయం విధితమే. కాగా సదరు భూముల్లో నేటికి వెంచర్ ఏర్పాటుకు సంబంధించి ఎలాంటి ఆనవాళ్ళు కనిపించకపోగా తమ భూములను ఎవరికి అమ్మలేదని, మా ప్రమేయం లేకుండ మా భూముల సర్వే నెంబర్లలో వెంచర్ ఏర్పాటుచేస్తున్నట్లు మోసం చేయజూస్తున్న రియాల్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గత నెలలో ఆర్కపల్లికి చెందిన కొందరు రైతులు పోలీసు, రెవెన్యూ అధికారులను ఆశ్రయించారు. అంతేగాకుండ 282, 244, 245, 246 సర్వే నెంబర్లలో మొత్తం విస్థీర్ణం 35 ఎకరాల భూమి లేకున్నా సదరు రియాల్టర్లు మాత్రం గల 35 ఎకరాల్లో వెంచర్ ఏర్పాటుచేస్తున్నట్లు, ఇట్టి వెంచర్ త్రిబుల్ ఆర్, గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు, సాగర్ హైవేకు, చింతపల్లి సాయిబాబా దేవాలయానికి సమీపంలో ఉన్నట్లు బోగస్ బ్రోచర్‌తో కొనుగోలుదారులను ఆకర్షించేయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిసింది. ఇదిలా వుండగా ఆయా సర్వే నెంబర్లలోని కొంత భూమిని ఇప్పటికే కొందరు రైతులు విక్రయించుకున్నట్లు, మరికొందరు సైతం అమ్మకానికి అంగీకరించి కొనుగోలుదారుల నుండి టోకెన్ అమౌంట్ తీసుకున్నట్లు సమాచారం. ఏది ఏమైనా రైతుల ప్రమేయమే లేకుండ, వారి భూములను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకుండానే ఏకంగా ఆయా సర్వే నెంబర్లలో వెంచర్ ఏర్పాటుచేస్తున్నట్లు వెలుగుచూసిన బ్రోచర్లు బోగస్‌వా లేక రైతుల నుండి భూములు కొనుగోలు చేశాక ఏర్పాటుచేయబోయే వెంచర్‌కు సంబంధించినవా అన్నది తేలాల్సింది.



భూములు కొనుగోలు చేయకుండానే వెలుగుచూసిన వెంచర్ లేఅవుట్

## లంబాడి కొదమ సింహం జాటోత్ రాణు నాయక్ విగ్రహావిష్కరణ

**- "లంబాడి జాతికే వన్నెతెచ్చిన మహా పోరాట యోధుడు"   - "మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి"**




బాలాపూర్ మేజర్ న్యూస్(మే 11): భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధం పోరాటంలో విస్తృతంగా పోరాడిన లంబాడి కొదమ సింహం జాటోత్ రాణు నాయక్ విగ్రహావిష్కరణ. మహేశ్వరం నియోజకవర్గంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ సంత్ సేహలాల్ మహారాజ్ సంఘ్ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లెల్ గూడలో చందన చెరువుపై జాటోత్ రాణు నాయక్ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి లంబాడి కొదమ సింహం కామ్రేడ్ రాణు నాయక్ ప్రతిభను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడుతూ విసునూర్ దేశ్ముఖ గుండాలను నిజాం రజాకార్లను ధైర్యంగా ఎదిరించి ధర్మాపూర్ తండా పోరుగడ్డను దాస్య సుంకలాల నుంచి విముక్తి చేసి అమరుడిగా లంబాడి సమాజానికి ఆదర్శంగా నిలిచారని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రవీందర్ నాయక్, డిసిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి , మాజీ ఎంఎంసీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ముఖేష్ ముదిరాజ్, ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్, రమావత్ శీను నాయక్, ప్రొఫెసర్ శంకర్ నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, జటావత్ శ్రీను నాయక్, దీప్ లాల్ చౌహన్, అర్కల కామేశ్వర్ రెడ్డి, కొలన్ శంకర్ రెడ్డి, బొక్క రాజేంద్రరెడ్డి, భూపేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, విజయలక్ష్మి, సునీత, బాలరాజ్, ధనావత్ వాసు నాయక్, మాజీ సర్పంచ్ రత్లావత్ రాజు నాయక్, వాము నాయక్, మోహన్ నాయక్,మాజీ కార్పొరేటర్లు, నాయకులు గౌరీ శంకర్, కిషోర్, శ్రావణ్ కుమార్, గాజుల మధు, బన్సిలాల్ నాయక్, సూర్య నాయక్ బంజారా, గిరిజన లంబాడి సోదరి సోదరీమణులు సోదరులు భారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.



## పద్మారంలో బీసి సేన మహిళా కమిటీ ఏక గ్రీవ ఎన్నిక



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:12): మండల పరిధిలోని పద్మరాం గ్రామం లో జాతీయ బి సి సేన మహిళా అధ్యక్షురాలు ప్యాటా జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రధనకార్యదర్శి జువ్ సుధాకర్ పాల్గొన్నారు. గ్రామ అధ్యక్షురాలు గా కమ్మరి స్వాతి, ఉపాధ్యక్షురాలు గా సాహెబ్ గారి పద్మమ్మ. ప్రధాన కార్యదర్శి సరస్వతి. సహాయ కార్యదర్శిగా జయమ్మ. కోశాధికారిగా కావాలి అమృతమా లను ఎన్నుకోవడం జరిగింది అని జయ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి . జూపల్లి చంద్రశేఖర్. మేకల వెంకటేష్ మాట్లాడుతూ మన బి సి లు రాష్ట్రములో ఆర్థికంగా సామాజికంగా. విద్యా. రాజకీయాలలో రాణించి బి సి ల హక్కులను సాధించుకోవడానికి జాతీయ బి సి సే న ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. బి సి లు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే మనమందరం కలిసి ఏక తాటి పైకి రావాలని పిలుపునిచ్చారు. తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నేత రూ.5వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 11): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన ఇస్లావత్ శేషు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నేత జవహర్‌లాల్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి శేషు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను ఓదార్చి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. శేషు మృతదేహం వద్ద నివాళులర్పించినవారిలో నాయకులు కె. స్టాలిన్, కిషన్, ఇ. బిక్కునాయక్, ఇ. దశరథ్ కె. తులసీరాంనాయక్, ఇ. జగన్, ఇ. రాము, శ్రీను తాండవాసులున్నారు.

## దేవాలయ విస్తరణ, సుందరీకరణకు పరిశీలన



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 11): కందుకూరు మండలం లేమూర్‌లో మన్యం బావి శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి, సుందరీకరణ, విస్తరణపై దేవాలయ కమిటీ చైర్మన్ గూడూరు కొండారెడ్డి సభ్యులు పరిశీలించారు. ఈదివారం దేవాలయ కమిటీ చైర్మన్, ప్రధానకార్యదర్శి డిల్లి బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శి రాయిచెట్టు అయిలు, మాజీ సర్పంచ్ డిల్లీ గణేష్ , లేమూర్ ఆంజనేయ దేవాస్థానం కమిటీ చైర్మన్ కేశడి భూపాల్‌రెడ్డి ఆహ్వానం మేరకు ప్రముఖ పురావస్తు పరిశోధకుడు స్థపతి డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి పరిశీలించారు.

## చారిటెబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ ముజీబ్ ఖాన్ చేస్తున్న

# సేవలు అందరికీ ఆదర్శనీయం.....

◆మానవ సేవే మాధవ సేవ
◆ప్రతి ఒక్కరు సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలి
◆ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి వెల్లడి



ట్రస్ట్ ను ప్రారంభిస్తున్న చీఫ్ విప్ మహేందర్ రెడ్డి

**తాండూరు, మేజర్ న్యూస్ (మే 11):** తాండూరు పట్టణానికి చెందిన ఏఎస్జిఎంకే చారిటేబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ ముజీబ్ ఖాన్ చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శనీయమని,ప్రతిఒక్కరు సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ముందుకు సాగాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.తాండూరు పట్టణంలో ఆదివారం నాడు ఏఎస్జిఎంకే ట్రస్ట్ ను ట్రస్ట్ ను చైర్మెన్ ముజీబ్ ఖాన్ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఇందులో భాగంగానే యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ,ఉచిత వైద్య,కంటి శిబిరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.... మానవ సేవ నే మాధవ సేవ అని,సంపాదించడం ముఖ్యం కాదని,సంపాదనలో కొంత భాగం నిరుపేదలకు,అభాగ్యులకు సహాయం చేసి,సేవ భావాన్ని చాటుకోవాలని ఆయన అన్నారు.తాండూరులో ఎన్నో సేవా కార్యక్రమాలకు ముజీబ్ ఖాన్ శ్రీకారం చుట్టడం అభినందనీయమని ఆయన అన్నారు. కులాలకు,మతాలకు,ప్రాంతాలకు అతీతంగా దైవ భక్తితో ముందుకు సాగాలని మహేందర్ రెడ్డి వెల్లడించారు.ముజీబ్ ఖాన్ చేస్తున్న సేవలను ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన కోరారు.ట్రస్ట్ చైర్మెన్ ముజీబ్ ఖాన్ మాట్లాడుతూ.... అనవసరమైన విమర్శలు,ఆరోపణలు,తదితర వాటిని వదిలేసి ప్రతి ఒక్కరు మానవ సేవ కోసం ముందుకు రావాలని ఆయన అన్నారు.తాండూరులో గత మూడు దశాబ్దాలుగా నిస్వార్థంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న మహేందర్ రెడ్డి ఎంతో గొప్ప మనసున్న వ్యక్తి అని ఆయన అన్నారు.మహేందర్ రెడ్డి సహకారం తో మరెన్నో సేవ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు సేవ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ముజీబ్ ఖాన్ కోరారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత మరియు ప్రముఖ డాక్టర్ అయిన సంపత్ కుమార్ మాట్లాడుతూ.... ముజీబ్ ఖాన్ చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శం అని ఆయనకు అన్ని రకాలుగా సహకారం అందిస్తామని డాక్టర్ సంపత్ కుమార్ వెల్లడించారు.పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ముజీబ్ ఖాన్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు:కరణం పురుషోత్తం రావు,అబ్దుల్ రవూఫ్,రఘు,మసూద్,అబ్దుల్లా,గపూర్ పాషా, గడ్డల రవీందర్, భగవాన్,శివానంద్, పాల్గొన్నారు.




శిబిరంలో పాల్గొన్న చీఫ్ విప్ పట్నం.

# సేవలో ఆదర్శంగా నిలిచిన సత్తి రెడ్డి

◆గోధుమకుంటలో మాజీ సర్పంచ్ వర్ధంతి సభ
◆మేడ్చల్ నాయకుల నివాళి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,11):** “సత్తి రెడ్డి సేవలు మర్చిపోలేనివి. ప్రజల మన్ననలు పొందిన నాయకుడు ఆయన” అని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజక వర్గంలోని కీసర మండలం, గోధుమకుంట గ్రామ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు ఎర్రోళ్ల సత్తి రెడ్డి 13వ వర్ధంతి సభ ఆదివారం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇన్చార్జి తోటకూర వజ్రెష్ యాదవ్, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వంగేటి పర్వత్ రెడ్డి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నేతలు ఎర్రోళ్ల సత్తి రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ“సత్తి రెడ్డి కీసర మండల అభివృద్ధిలో ప్రత్యేక స్థానం సంపాదించారు. ఆయన చేసిన అభ్యున్నతి చర్యలు మండలంలో నేటికీ గుర్తించబడుతున్నాయి,” అని నేతలు పేర్కొన్నారు.“పట్టుదల, ప్రజాప్రేమ, నిరంతర సేవలో ఆయన దృష్టాంతంగా నిలిచారు. పని చేసిన పార్టీకే గౌరవం తీసుకొచ్చిన మహనీయుడు,” అని వారు ప్రశంసించారు.గ్రామస్థులు మాట్లాడుతూ “సత్తి రెడ్డి మా గ్రామనికే గర్వకారణం. ఆయన నాయకత్వం లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. పార్టీకి వన్నె తెచ్చిన నాయకుడిగా ఎప్పటికీ గుర్తుండిపోతారు,” అని పేర్కొన్నారు.
విభిన్న రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన సేవలను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియజక వర్గంలోని పలువురు ప్రముఖులు,వివిధ పార్టీల నేతలు,గ్రామస్తులు పాల్గొన్నారు.




ఘనంగా నివాళులు అర్పిస్తున్న నేతలు

## క్రీడలతో మానసికోల్లాసం......

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే 11)జీ**

◆మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కంఠం కృష్ణారెడ్డి



విజేతగా నిలిచిన టీంకు ట్రోఫీ అందజేస్తున్న కంఠం కృష్ణారెడ్డి

క్రీడలు శారీరిక దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కంఠం కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామంలో కంఠం కృష్ణారెడ్డి, నాగ మల్లారెడ్డి ఆధ్వర్యంలో సాయిరాం యూత్ అసోసియేషన్ సభ్యులైనటువంటి కీర్తిశేషులు ధర్మేందర్, రమేష్, శ్రీరాములు వారి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతగా నిలిచిన గుడ్ విల్ టీం కు కంఠం కృష్ణారెడ్డి ట్రోఫీ అందజేశారు. విన్నర్ గా నిలిచిన వాలీబాల్ టీంకు 5 వేల రూపాయలు, రన్నర్ గా నిలిచిన టీంకు 2500 రూపాయలు కంఠం కృష్ణారెడ్డి మిత్రులైన శ్రీహరి, సుధీర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి దాయరలో నేడు భూభారతి రెవెన్యూ సదస్సు

**కీసర,మేజర్ న్యూస్ (మే,11):**

◆ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహణ
◆భూమికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి గ్రామస్థులు వినియోగించుకోవాలి
◆మండల తహశీల్దార్ అశోక్ కుమార్



భూభారతి చట్టం 2025 అమలులో భాగంగా భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి రాంపల్లి దాయర గ్రామంలో సోమవారం (మే 12) నాడు రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నారు. ఈ సమావేశం ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి దాయర వార్డు కార్యాలయంలో జరుగనుంది.ఈ సదస్సు సందర్భంగా గ్రామస్థులు తమ భూములపై ఉన్న సమస్యలు, పటా నకాలు, పరిమితుల వివరణలు, పేరు మార్పులు, నకలు పాసుబుకులు తదితర అంశాలకు సంబంధించిన దస్తావేజులతో హాజరై, సంబంధిత రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు అందజేయవచ్చని అధికారులు తెలిపారు. సందర్భంగా కీసర మండల తహసీల్దార్ యు. అశోక్ కుమార్ మాట్లాడుతూ “రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం%-%2025 పర్యావరణ పరిరక్షణతో పాటు భూ స్వాధీనంలో పారదర్శకతకు దోహదపడుతుంది. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఈ అవకాశం వినియోగించుకోవాలి,” అని సూచించారు.

## సర్వ కళాకారుల సంక్షేమ వేదిక లో సత్తా చాటిన వి ఎస్ డాన్స్ అకాడమీ కళాకారులు.....

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 11):** హైదరాబాదులోని రవీంద్ర భారతిలో సర్వ కళ కారుల సంక్షేమ వేదికలో ఆర్మీ పరక్రమానికి నివాళిగా కార్యక్రమం నిర్వహించగా శనివారం రాత్రి రవీంద్రభారతిలో అద్భుత ప్రదర్శన నిర్వహించిన వి.ఎస్ డాన్స్ అకాడమీ విద్యార్థులకు చేసిన ప్రదర్శనకు పలువురు ప్రముఖులు ప్రశంసలు అందించారు.సర్వ కళాకారుల సంక్షేమ వేదికలో సత్తా చాటిన వారికి ప్రశాంత పత్రాలను అందించారు. వి ఎస్ అకాడమీ డాన్స్ మాస్టర్ వెంకటేష్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య
సోమవారం
12 మే 2025

# వీరయోధునికి నివాళి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వద్ద కొబ్బరిబోండాలు అమ్మే హిమావత్ చందు నాయక్, కళ్యాణ్‌నాయక్‌ల చుట్టాల బ్బాయే వీరయోధుడు ఎం.మురళీనాయక్. పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో ఏపీకి చెందిన మురళీనాయక్ అమరుడయ్యాడు. మురళీనాయక్‌కు హిమావత్‌చందునాయక్, కళ్యాణ్‌నాయక్ కుటుంబసభ్యులు ఘననివాళులు అర్పించారు.

# రక్త దానం ప్రాణదానంతో సమానం

**చేపూరి శంకర్ సేవలు హర్షణీయం** **స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ అన్నారు. తలసేమియా బాధితుల సహాయార్థం మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకర్ చేస్తున్న బ్లడ్ క్యాంప్‌లతో ఎంతో మంది బాధితులకు ప్రాణదానం చేసినట్లు అవుతుందన్నారు. మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆద్వర్యంలో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరంలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాల్గొన్న సంజయ్‌కుమార్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సంజయ్‌ను అభినందిస్తు నిర్వాహకులతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ వారు ప్రశంసా పత్రం అందజేశారు. సమాజ హితం ప్రతి ఒక్కరు రక్త దానం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# చీరల పంపిణి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కొల్లినాగేశ్వరరావు,మార్టి పవన్‌కుమార్- మమత, కేబీజయహరి,జంగిలి శ్రీనివాస్,మాధవి( వికలాంగుల సంక్షేమ సంస్థ ),జర్నలిస్టులు-తొట్టెంపూడి సాంబశివరావు,యడవల్లి సురేశ్‌బాబు ఆధ్వర్యంలో ప్రపంచ మాతృదినోత్సవం త్యాగరాయగానసభలో నిర్వహించారు. ఈ సందర్భంగా 20మంది మాతృమూర్తులకు చీరలను పంపిణీ చేసారు.మజ్జిగ పంపిణిః చిక్కడపల్లి శ్రీకృష్ణమందిరం వద్ద వేసవి ఎండలకు ఉపశమనంగా బాటసారులకు మజ్జిగపంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రవీనాగుప్త,కే.కృష్ణ,జి.రమేశ్,కేవల్‌బాయ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# కార్మికసమ్మెకోసం సన్నాహం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ మే20 దేశవ్యాప్తసార్వత్రిక సమ్మె,సన్నాహక కార్మికసంఘాల జాయింట్‌సదస్సు బాగ్‌లింగంపల్లి ఎస్వీకేలో జరిగింది. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కార్మికసంఘాల నేతలు కోరారు. సమ్మెను అసంఘటిత ,సంఘటిత కార్మిక సంఘాలు ,కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు.భవననిర్మాణ కార్మికులు ఈ సదస్సులో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లి ప్రేమకు పాలు పునాదిగా హెరిటేజ్ ఫుడ్స్ స్ఫూర్తిదాయక ప్రచారం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ డెయిరీ సంస్థ హెరిటేజ్ ఫుడ్స్ మాతృదినోత్సవం సందర్భంగా హృదయాన్ని హత్తుకునే విధంగా నూతన బ్రాండ్ క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. 'ది పవర్ ఆఫ్ లెర్నింగ్ ఓవర్ విన్నింగ్' పేరుతో ఈ ప్రచారాన్ని సక్రమంగా ముందుకు తీసుకెళ్తున్న సంస్థ, తల్లుల ప్రేమ, అనురాగం, పిల్లల అభివృద్ధిపై వారి శ్రద్ధను సమాజానికి చాటేలా చేసింది. తల్లులు తమ పిల్లలను విజయం కన్నా అభ్యాసంపై దృష్టిపెట్టేలా ప్రేరేపించే విధంగా ఈ ప్రచారం రూపుదిద్దుకుంది. ఈ సందర్భంగా హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రాహ్మణి నారా మాట్లాడుతూ, "తల్లులుగా మన బాధ్యత కేవలం విజయం సాధించడమే కాకుండా, పిల్లల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించడమే ముఖ్యమని భావిస్తున్నాం" అన్నారు. స్వచ్ఛత, నాణ్యతపై నిబద్ధతతో ఉన్న హెరిటేజ్ సంస్థ, తల్లులకు విశ్వసనీయ భాగస్వామిగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. సీఈఓ శ్రీదీప్ కేశవన్ మాట్లాడుతూ, "పాలు అనేవి పోషకాహార వనరుతో పాటు, సంరక్షణకు చిహ్నంగా మారాయి. ప్రతిరోజూ తల్లుల ప్రయాణంలో మేము భాగస్వాములం కావాలనే ఉద్దేశంతో ఈ ప్రచారాన్ని తీసుకొచ్చాం" అని పేర్కొన్నారు. సంస్థ ప్రతి రోజు 25కిపైగా నాణ్యత పరీక్షలు నిర్వహిస్తోందని తెలిపారు.
దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న హెరిటేజ్ ఫుడ్స్, 1.5 మిలియన్ల కుటుంబాలకు సేవలందిస్తోంది. డెయిరీ ఉత్పత్తులతో పాటు పశువుల దాణా వ్యాపారంలోనూ సంస్థ పట్టు సాధించింది. వ్యవసాయానికి అనుకూలంగా పనిచేస్తూ 11.70 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉంది. తాజాగా ప్రారంభించిన ప్రచారం "ప్యూర్ హెరిటేజ్ మిల్క్" ద్వారా తల్లులకు పిల్లల పోషణలో సహకరించే భాగస్వామిగా నిలవాలన్న హెరిటేజ్ సంకల్పాన్ని చాటుతోంది. స్వచ్ఛమైన పాలతో బలమైన సమాజాన్ని నిర్మించాలన్న దృక్పథంతో సంస్థ ముందుకు సాగుతోంది.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత..

### కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ తులసి నగర్
శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి జయంతి, శ్రీ లీలాద్రి క్షేత్ర శ్రీ లక్ష్మి నృసింహ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఫౌండర్ చైర్మన్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రోజా దేవి రంగారావు హాజరై ప్రత్యేక పూజలు చేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధితో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడి ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని అన్నారు. అదేవిధంగా ఫౌండర్ చైర్మన్ మాధవరం కాంతారావు ఇక్కడ వెలసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్మించడంలో ప్రతి సంవత్సరం లక్ష్మీనరసింహస్వామి జయంతి వైభవంగా జరుపుతారన్నారు. లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో.. ఉచిత వైద్య శిబిరం - మహిళలకు చీరల పంపిణీ

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**







హైదరాబాద్, మేజర్ న్యూస్: మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ప్రధాన ఆస్పత్రుల లో ఒకటైన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఆధ్వర్యం లో,నగరంలోని బీకే గూడ ప్రాంతంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.సుమారు 80 మందికి ఎత్తు, బరువు, బీపీ,రక్తపోటు, మధుమేహం, ఎస్‌పీఓ2, హెమోగ్లోబిన్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి, జనరల్ ఫిజిషియన్ కన్సల్టేషన్ కూడా ఉచితంగా అందించారు. దాంతోపాటు శ్రీనివాస సమాజసేవ ఛారిటబుల్ ట్రస్టు, ఆస్టర్ డీఎం ఫౌండేషన్ సంయుక్తంగా 300 మంది మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఫైనాన్స్ విభాగాధిపతి జె. ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస సమాజసేవ ఛారిటబుల్ ట్రస్టు ప్రతినిధి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# వీహెచ్ పీఎస్ ఆధ్వర్యంలో మాతృమూర్తి సరస్వతికి సన్మానం

## పేదింటి అమ్మను ప్రభుత్వం ఆదుకోవాలి : ఎన్.వినయ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అంతర్జతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్ పీఎస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎన్.వినయ్ ఆధ్వ ర్యంలో వీహెచ్ పిఎస్ సంఘం నాయకులతో కలిసి మౌలాలికి చెందిన సరస్వతి అనే మాతృమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ...సరస్వ తికి సూరజ్ (45), ప్రకాష్ (35) అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరు ఇద్దరు పుట్టుక తో మానసిక వికలాంగులు కావడంతో ఆ తల్లి ఎదిగిన తన కుమారులను చూసి సంతోష పడాలో...? వారి మానసిక పరిస్థితి చూసి బాధ పడాలో తెలియని పరిస్థితిలో బ్రతుకుతుందన్నారు. దీనికి తోడు అమె భర్త గత 8 సంవత్సరాల క్రితమే చనిపోయారని తెలిపారు. ఆ కుటుంబానికి కేవలం ఇద్దరు కొడుకులకు వచ్చే ఆసరా పెన్షన్ ఆధారం కావడంతో సరస్వతి హెచ్ బీ కాలనీలో చెప్పుల దుకాణం పెట్టుకొని కిరాయి ఇంట్లో ఉంటూ జీవిస్తుందన్నారు. 2018లో డబుల్ బెడ్రూం కోసం దరఖాస్తు చేసుకున్న వీళ్లకు ఇల్లు మంజూరు కాలేదన్నారు. సరస్వతి వితంతువు పెన్షన్ కోసం దర ఖాస్తు చేసు కున్నా ఇప్పటి వరకూ మం జూరు కాలేదని చెప్పారు. తన ఆర్థిక పరిస్థితి బాగా లేక పో యినా ఆ తల్లి తన ఇద్దరు కుమారులను పెంచి



పోషిస్తుందని చెప్పారు. ప్రభుత్వం వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, బతుకు దెరువు కోసం లోన్ ఇచ్చి కొత్త డబ్బా పెట్టుకోడానికి సరస్వతికి సహాయం చేయాలని వినయ్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్.శాంతాబాయి, బి.రజిత తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా.. మదర్స్ డే వేడుక

**కేక్ కటింగ్ చేసి, మహిళలకు చీరెలు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ 141 డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం 'మదర్స్ డే వేడుక' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు పితాని సత్యనారాయణ మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసి, మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ.. కనిపించే దైవం అమ్మ అన్నారు. సృష్టిలో స్వచ్ఛమైన ప్రేమకి ప్రతిరూపం అమ్మ అన్నా రు. "మాతృమూర్తులు సమాజ నిర్మాణానికి ఆధారమని, వారి ప్రేమకు సాటిలేనిది ఈ లోకంలో ఏదీ లేదన్నారు. వారు వేసే బాటలే మన జీవిత మార్గదర్శకాలు" అని కొనియా డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రణయ్ చంద్ర, నాగేశ్, రాధికా, అనూష, మేఘన, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో నంబర్ వన్ గా మేడిపల్లి లయన్స్ క్లబ్ వెలగాలని సూచన

## మేడిపల్లి లయన్స్ క్లబ్ ను సందర్శించిన జిల్లా గవర్నర్ వెంకట్ రెడ్డి క్లబ్ వ్యవహారాలు,అకౌంట్స్ పరిశీలన



**మేడిపల్లి ,మేజర్ న్యూస్ (మే11):** మేడిపల్లి లైన్స్ క్లబ్ ను జిల్లా గవర్నర్ ఎల్ఎన్ కె.వెంకట్ రెడ్డి,ఎస్వీడిజి సుధాకర్ రెడ్డి,ఎల్ఎన్ కన్నా పరశురాములు,గైడింగ్ లయన్ కృష్ణ జీవన్ బజాజ్, వైస్ గవర్నర్ ఎల్ఎన్ హరికిషన్ రెడ్డి,ఎల్ఎన్ పజ్జురి జయహరి జెడ్ సి,ఎల్ఎన్ గోల్డెన్ జూబ్లీ జనగామ క్లబ్ అధ్యక్షులు ఎల్ఎన్ సంజీవరెడ్డి,ఎల్ఎన్ మరియాల అశోక్,ఎల్ఎన్ ప్రసాద్ లు అఫీషియల్ గా సందర్శించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాదం గౌడ్ నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో గవర్నర్ వెంకట్ రెడ్డి పాల్గొని క్లబ్ సభ్యుల సలహా సూచనలు స్వీకరించడంతో పాటు వారికి పలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మేడిపల్లి లయన్స్ క్లబ్ డిస్టిక్ లోనే నెంబర్ వన్ గా వెలగాలని ఆ ప్రయత్నంతో మీరందరూ ముందుకు సాగాలని సూచిస్తూ క్లబ్ అకౌంట్స్ మెయింటెనెన్స్ ను పరిశీలించి అన్ని కార్యక్రమాలు బాగున్నాయని కితాబ్ ఇచ్చారు.మక్తాల ఫౌండేషన్ అధ్యక్షులు జలంధర్ గౌడ్,ఘట్కేసర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సారా శ్రీనివాస్ గౌడ్ వారి బృందం ఘట్కేసర్ మండల పరిదిలో నూతన క్లబ్ ఏర్పాటు కోరారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎల్ఎన్ పల్లె బాలరాజ్ గౌడ్,లయన్ సావిత్రి,లయన్ లావణ్య,లయన్ శారదా,లయన్ చందన,లయన్ మహేందర్ రావు,లయన్ రాజు,లయన్ మహేష్,లయన్ ప్రభాకర్,లయన్ చారిలు పాల్గొన్నారు.




## ఆటో... బైక్... డీ "

### ◆ ఇద్దరికీ తీవ్ర గాయాలు హైదరాబాదుకు తరలింపు
### ◆ ఎస్ఐ విట్టల్ రెడ్డి వెల్లడి



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 11** కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఆటో....ఓ బైక్..ఢీ...కొన్నగ ఇద్దరికీ గాయాలైన సంఘటన ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపిన వివరాలు తాండూరు నుండి అల్లాపూర్ మీదుగా వెళ్తున్న ఆటో టీఎస్ 34 టీ 3406) మల్కాపూర్ నుండి తాండూరు వస్తున్న బైక్ ఏపీ09 సిఎన్ 939 అల్లాపూర్ సమీపంలో ఢీకొనగా ఆ బైక్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలు అయ్యారు ఆటోలో ఉన్న ఓ పాపకు గాయాలు అయ్యాయి దీనితో సమీపంలో ఉన్న వ్యక్తులు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని గాయాల పాలు అయిన వ్యక్తులను ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించగా ఇద్దరు వ్యక్తులకు ప్రథమ చికిత్స నిర్వహించి హైదరాబాద్ కు రిఫరల్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



## నేడు పరిగికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాక .....

- ◆ ప్రభుత్వ ఆసుపత్రి లో రూ.27కోట్లతో 100 పడకల నిర్మాణానికి శంకుస్థాపన....
- ◆ హాజరు కానున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్....
- ◆ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాం మోహన్ రెడ్డి ....

పరిగి. మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11). నేడు పరిగి ప్రభుత్వ ఆసుపత్రి లో 100 పడకల నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రానున్నట్లు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పరిగి పట్టణంలో రూ . 27కోట్ల తో అత్యాధునిక వసతులతో 30 పడకల నుండి 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా స్థాయి పెంచుట కొరకు ఆస్పత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి నేడు ఉదయం 11 గంటలకు రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,ప్రజలు మీ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ,పరిగి ప్రభుత్వ ఆసుపత్రిని గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఐదు కోట్ల రూపాయలతో కట్టించడం జరిగిందని,మళ్లీ ఇప్పుడు రూ .27 కోట్ల రూపాయలతో అత్యధిక వసతులతో నిర్మించడం జరుగుతుందని, అత్యవసర చికిత్స గురించి మరియు డయాలసిస్ ఇలాంటి ఆధునిక సదుపాయాలు కల్పించుటకు పేద ప్రజలకు మెరుగన్న వైద్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి సహకారంతో ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ఏ అధ్యక్షులు పార్థసారథి పంతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి ,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ ప్రసాద్, డిసిసి ఉపాధ్యక్షుడు అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, గోపాల్, మాజీ సర్పంచ్ రాజ పుల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాలాది శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జగన్, సాయి రెడ్డి, నిఖిల్,నాగవర్ధన్,మాజీ కౌన్సిలర్ మల్లేష్,శ్రీనివాస్ పవర్, మాణిక్యం,మహేష్,రవి కాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,అన్వర్లు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.

## భారత ప్రభుత్వం, సైన్యానికి మద్దతుగా బుగ్గరామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు....

### ◆బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 11):** భారత, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం, సైన్యానికి మద్దతుగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బుగ్గ రామలింగేశ్వరాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానంద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రస్తుత సమయంలో ప్రజలందరు భారత ప్రభుత్వానికి అండాగా నిలువాలని, అదేవిధంగా అంతర్గతంగా ఉన్న దేశ విచ్చిన్నకర శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సోషల్ మీడియాలో వస్తున్న అపోహలను నమ్మ వద్దని, దేశ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ప్రధాని మోడీకి మనం అండా గా ఉండాలన్నారు.బుద్ది మారని పాకిస్తాన్ కు మన దేశ సైన్యం సమర్ధవంతంగా తగిన జవాబు ఇస్తుందని చెప్పారు. దేశ రక్షణ పరంగా ఇండియా చాలా బలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివరాజ్ గౌడ్, నాయకులు పడమటి శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ చిన్నెల్లి శీను వాస్ యాదవ్ స్మారకార్థం 9 వ ప్రీమియం లీగ్ క్రికెట్ నిర్వాహన...

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 11)**

### ◆ గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన భావనోళ్ళ శంకర్ యాదవ్



' క్రీస్తుశేషులు స్వర్గీయ చిన్నెల్లి శ్రీనివాస్ యాదవ్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ప్రీమియం క్రికెట్ లీగ్ నిర్వహిస్తారు. అందులో భాగంగా తొమ్మిదో సీజన్ క్రికెట్ టోర్నమెంట్ ను గత కొన్ని రోజుల నుండి నిర్వహిస్తున్నారు. ఆదివారం చివలరి రోజు కావడంతో గెలుపొందిన క్రికెట్ టీములకు మొదటి బహుమతి, రెండో బహుమతిని శంకర్ యాదవ్ చేతుల మీదుగా అందించడం జరిగింది.చెంగోలు గ్రామానికి చెందిన బ్లూ టీం మొదటి బహుమతి పొందగా, రెండో బహుమతిని చెంగోల్ ఎల్లో టీమ్ గెలుపొందింది. వారికి బహుమతులను ప్రధానోత్సవం చేశారు. వేణుగోపాల్ రెడ్డి ,కందుకూరి రాజ్ కుమార్, మనోహర్ యాదవ్, బంటు మల్లప్ప జంగల్ యువ నాయకులు రాము యాదవ్ పోచయ్య సురేష్, రమేష్, నరేష్, వెంకటరెడ్డీ, లాలు, సలీం, రవి, శేఖర్, శ్రీను, చిన్నెల్లి అమల శ్రీనివాస్, అరవింద్ యాదవ్, ఐశ్వర్య యాదవ్, పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం పథకానికి
# సిబిల్ స్కోర్ తిరకాసు

- అనేకమంది దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం
- భారం తగ్గించుకునే ప్రయత్నంలో ప్రభుత్వం
- సిబిల్ స్కోర్ తో దరఖాస్తుదారుల్లో ఆందోళన
- మేడ్చల్ మండల వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న 531 మంది






**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 11) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలకు అనేక రకాలుగా చిక్కుముడులు పెట్టడం వల్ల ఆశావాహులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది. అందుకు దరఖాస్తులను ఆహ్వానించింది. మార్చి నెల నుంచి ఏప్రిల్ నెలలో 14వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించింది. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.లక్ష నుండి రూ. నాలుగు లక్షల వరకు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందజేస్తుంది. ఇప్పటివరకు మేడ్చల్ మండల వ్యాప్తంగా 531 మంది రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్నట్టు మేడ్చల్ మండల అభివృద్ధి అధికారిణి వసంత లక్ష్మి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ బ్యాంకుల ద్వారా పరిశీలిస్తామని సిబిల్ స్కోరు ఉన్న వారికే పథకాన్ని అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు.







తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు, దారిద్రరేఖకు దిగువన ఉన్నవారు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అదేవిధంగా వివిధ వర్గాల వారు సైతం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదని, తెల్ల రేషన్ కార్డు లేని వారికి ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ ను పరిగణలోకి తీసుకుంటామని ప్రకటించడంతో అనేక దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారాన్ని తగ్గించుకునే క్రమంలో ఈ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని పలువురు విమర్శిస్తున్నారు. సిబిల్ స్కోర్ ఒక్క లోన్ ఎగవేతదారులకే కాదు, లోన్స్ సక్రమంగా గతంలో చెల్లించకపోయిన సిబిల్ స్కోర్ సక్రమంగా రాదు. బ్యాంకులలో తీసుకున్న రుణ సహాయం పూర్తిగా చెల్లించినప్పటికీ సరైన పద్ధతిలో, నిర్దేశించిన సమయంలో చెల్లించకపోతే సిబిల్ స్కోర్ చాలా తక్కువగా చూపిస్తుంది. ఫలితంగా అర్హత కలిగిన లబ్ధిదారుడు అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అనేకమందికి బ్యాంకు అకౌంట్లు ఉన్నప్పటికీ వాటి నిర్వహణ సక్రమంగా లేకపోయినా ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. దీంతో రాజు యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సిబిల్ స్కోర్ విధానాన్ని తొలగి ంచాలని కోరు తున్నారు.

***దరఖాస్తుల పరిశీలన సమయంలో సిబిల్ స్కోర్ ప్రస్తావన ఎందుకు..? :*** మండల వ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకానికి 531 మంది దరఖాస్తు చేసుకున్నట్టు మండల అభివృద్ధి అధికారిణి వసంతలక్ష్మి తెలిపారు. దరఖాస్తుల సమయం ముగిసిన తర్వాత దరఖాస్తులను పరిశీలిస్తున్న సమయంలో సిబిల్ స్కోర్ ప్రస్తావన తీసుకురావడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దరఖాస్తు సమయంలోనే ఈ నిబంధన అమలు చేసి ఉంటే అనేకమంది ముందే సిబిల్ స్కోర్ తెలుసుకొని దరఖాస్తు చేసుకుని ఉండేవారు. ప్రస్తుతం ఈ నిబంధన అమలు చేయడం వల్ల అనేక దరఖాస్తులు తిరస్కరించే అవకాశం ఉండడమే కాక తమ కార్యకర్తలకు మాత్రమే ఈ పథకాన్ని కట్టబెట్టే అవకాశం ఉంటుందని అర్హులైన పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకంపై ఆశ పెట్టుకున్న వారు నిరాశపడే అవకాశం ఉంటుంది.

## నేడే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రారంభం

- ముఖ్య అతిథిగా రానున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా
- అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాంచందర్

**వికారాబాద్ మేజర్ న్యూస్ (మే 11 ):** నేడు వికారాబాద్ పట్టణం లో నిర్మాణం పూర్తి అయినా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రారంభం కానుంది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాంచందర్ మాట్లాడుతూ .. నేడుజరిగే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఇన్నాళ్లు పాత ప్రభుత్వ ఆసుపత్రిలో స్థలం సరిపోక రోగులు , వైద్యులు చాల ఇబ్బంది పడ్డారని , ఇప్పుడు కొత్త ఆసుపత్రి ప్రారంభించుకోవడం తో ఆ సమస్య తీరిందని తెలిపారు.




ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నూతన ప్రభుత్వ ఆసుపత్రి

## జైళ్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి
- చర్లపల్లి జైల్లో ఖైదీల రాష్ట్రస్థాయి క్రీడా, సాంస్కృతిక ఉత్సవం ఘనంగా ముగిసింది



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,10):** చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఆరో వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఖైదీల క్రీడా, సాంస్కృతిక మహోత్సవం ఆదివారం ఘనంగా ముగిసింది. ఖైదీల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అసెంబ్లీ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఖైదీల జీవితాలలో మార్పు సాధనకు ఇలాంటి వేదికలు ఎంతగానో దోహదపడుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ %–% "ఆవేశపు సమయంలో తీసుకున్న అనాలోచిత చర్యలు జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. కానీ మార్పు ఎప్పటికైనా సాధ్యమే. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఖైదీలు తమ లోని ప్రతిభను వెలికి తీసుకుని, మానసికంగా పునరాగ్రహించుకోవడంలో ముందడుగు వేస్తున్నారు," అని పేర్కొన్నారు.



మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ "చర్లపల్లి జైలు పరిశుభ్రత, శిక్షణా విధానాల్లో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఖైదీల పునరావాసం, సమాజంలో తిరిగి స్థిరపడేందుకు అవసరమైన నైపుణ్యాలను అందించడంలో ఈ విధమైన కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి," అని వివరించారు.

ఈ కార్యక్రమానికి జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, ఐజీలు రాజేష్, మురళి, డీఐజీలు సంపత్, శ్రీనివాస్, జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితర అధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలోని నాలుగు ప్లాటూన్ల నుంచి ఎంపికైన 220 మంది ఖైదీలు వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, చెస్, క్యారమ్స్, పాటలు, నృత్యాలు, 100 మీటర్ల పరుగు, 800 మీటర్ల పరుగు వంటి క్రీడా, సాంస్కృతిక విభాగాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 11) :**



మండలంలోని గౌడవెల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008- 09 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యను బోధించిన నాటి ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు పాఠశాలలో కలుసుకొని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను సన్మానించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, శ్రీకాంత్, మల్లిఖార్జున్, విష్ణు, ఆంజనేయులు, సంతోష్ లతోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సింధూర్ అంతిమ లక్ష్యం

# ఉగ్రవాదుల ఏరివేతనే

- కాల్పుల విరమణ తాత్కాలికమే..?
- నేడు ఇరుదేశాల డీజీఎంఓల సమావేశంలో శాంతి సంధి కుదిరేనా
- భారత సైన్యానికి సర్వాధికారాలు కల్పించిన భారత ప్రభుత్వం
- కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిన పాక్
- సింధూర్ 2.0 ఆపరేషన్ పై భారత ఆర్మీ సాక్షాలతో మీడియా సమావేశం
- బెలుచిస్తాన్ ఆర్మీ కీలక ప్రకటన







**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 11) :** ఆపరేషన్ సింధూర్ ఎఫెక్ట్ పాకిస్థాన్ కాళ్ల బేరానికి దిగొచ్చింది. మేము ఇండియాతో యుద్ధం చేయలేమని అమెరికా అధ్యక్షుడు ట్రంపుకు ఫోన్ చేసి కాల్పుల విరమణ జరిగేలా చూడాలని ట్రంప్ ను ప్రాధేయపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ట్రంప్కు ఉన్న సాన్నిహిత్యంతో ఆయన సూచన మేరకు కాల్పుల విరమణ ఒప్పందానికి ప్రభుత్వం అంగీకరించింది. శనివారం రోజున పాకిస్థాన్లోని ఎయిర్ ఫోర్స్ స్థావరాలను మన దేశ ఆర్మీ పటాపంచలుగా కూల్చేసింది. దిక్కుతోచని స్థితిలో శుక్రవారం రాత్రి నుంచి మన దేశంతో మధ్యవర్తిత్వం జరపాలని పాకిస్థాన్ ట్రంపు వేడుకుంది. యుద్ధం చేసేందుకు పెట్రోల్ కూడా దొరకని పరిస్థితి పాకిస్థాన్కు ఏర్పడింది. ప్రజల నుంచి యుద్ధంపై తీవ్ర నిరసన పాకిస్థాన్కు ఎదురైంది. ప్రజల మద్దతు లేకపోవడంతో పాకిస్థాన్ మన దేశంతో కాళ్లబేరానికి దిగొచ్చింది. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అమెరికా అధ్యక్షుడు విజ్ఞప్తి మేరకు మన దేశ ఆర్మీ కాల్పుల విరమణను తాత్కాలికంగా ప్రకటించింది. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ మాటలపైన ప్రభుత్వానికి నమ్మకం లేదు. ఇప్పటికే యుద్ధ సన్నాహాల్లో పూర్తిగా మన దేశ మునిగి తేలింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ను స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా మన దేశ ఆర్మీ ముందుకెళ్లింది. ఈ దశలో మన దేశ సత్తా చూసిన పాకిస్థాన్ యుద్ధం ఆపివేయండి మహాప్రభు అంటూ వేడుకోవడంతో తాత్కాలికంగా యుద్ధాన్ని మన ఆర్మీ పక్కన పెట్టింది.

**ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనమే అంతిమ లక్ష్యం !:**

పాకిస్తాన్ ఆధీనంలో ఉన్న ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనం చేసుకునేందుకు మన ఆర్మీ రంగం సిద్ధం చేసుకుంది. మరో రెండు మూడు రోజుల్లో ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనం చేసుకోవాలని పక్కా ప్లాన్ వేసుకుంది. అందులో భాగంగా ముందు పాకిస్తాన్ శక్తి సామర్థ్యాలను అంచనా వేసి మన ఆర్మీ పాకిస్తాన్ ఆర్మీని తునా తునకలు చేసింది. పాకిస్తాన్ ఆర్మీ బేస్ క్యాంపులను కూల్చివేసింది. ఎయిర్ ఫోర్స్ ను ధ్వంసం చేసింది. పాక్ ఆర్మీ బంకర్లను సైతం నాశనం చేసింది. ఇక ఎల్ ఓ సి దగ్గర పాకిస్తాన్ ఆర్మీ బేస్ క్యాంపులను కూల్చి వేసింది. కాశ్మీర్లో చీటికి మాటికి వివాదం సృష్టిస్తున్న ఉగ్రవాదులను పూర్తిగా నిర్మూలించాలంటే ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనం చేసుకోవడం తప్ప మరో మార్గం మన ఆర్మీకి లేదు.. ఈ పరిస్థితుల్లో పాకిస్తాన్ యుద్ధంపై చేసిన విజ్ఞప్తికి తాత్కాలిక కాల్పుల విరమణకు మన ఆర్మీ అంగీకరించింది. కానీ ఇప్పటికే సైనికులకు, ఆర్మీ అధికారులకు ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనం.చేసుకోవాలని భారత ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఈ మేరకు ఈ విషయాన్ని మన దేశానికి చెందిన ఒక ఆర్మీ అధికారి ధృవీకరించారు. పిఓకేని స్వాధీనం చేసుకుంటే మనకు ఉగ్రవాదుల సమస్య చాలా మేరకు తగ్గిపోతుంది. కాశ్మీర్ కు ఎగువనున్న ఉగ్రవాదులు కొండమీద నుండి దిగువనున్న కాశ్మీర్ లోకి బాంబులు వేసి మూడు రోజులుగా అనేకమంది కాశ్మీరీ ప్రజలను పొట్టన పెట్టుకున్నారు. ఉగ్రవాదులు పాకిస్తాన్ మిలటరీ దాడులతో ఎంతో మంది కాశ్మీరీలు గాయపడ్డారు. కాశ్మీర్ శాశ్వత సమస్యకు పరిష్కారం పిఓకే స్వాధీనం తప్ప మరో మార్గం కనిపించడం లేదు.

**నేడు ఏం జరగబోతుంది :**

ఈరోజు (సోమవారం) మధ్యాహ్నం 12 గంటలకు పాకిస్తాన్ఆర్మీ అధికారులతో మన ఆర్మీ అధికారులు చర్చలు జరుపుతున్నారు. చర్చల అజెండా ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటించలేదు. కానీ అనాధికారికంగా తెలిసిన విషయం ఏమిటంటే పాకిస్తాన్ ఆధీనంలో ఉన్న ఆక్రమిత కాశ్మీరు స్వాధీనమే ఏకైక అజెండా అని తెలుస్తోంది. అలా అయితేనే పాకిస్తాన్తో చర్చలకు ముందుకు వెళదాం అని ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఉగ్రవాదులకు పాకిస్తాన్ సహాయం చేయకూడదు. ఉగ్రవాదులను పూర్తిగా నిర్మూలించాలి. మీ ఆధీనంలో ఉన్న ఆక్రమిత కాశ్మీర్ ను అప్పజెప్పాలి. ఉగ్రవాద శిబిరాలను ఖాళీ చేయించాలి. ఇదే ప్రధాన అజెండాతో నేడు చర్చలు జరగబోతున్నట్లు సమాచారం. నేటి అజెండా ఫెయిల్ అయితే పాకిస్థాన్తో మళ్లీ యుద్ధం మాత్రం మొదలవుతుంది ? ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆర్మీకి చెందిన ఒక అధికారి తెలిపారు. ఇప్పటికే రిటైర్డ్ సైనికులను యుద్ధంలో భాగస్వాములను చేయాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. మన షరతులకు పాకిస్తాన్ అంగీకరించకపోతే కచ్చితంగా 12 తర్వాత ఏ క్షణమైన యుద్ధం తిరిగి మళ్ళీ ప్రారంభం అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**కాల్పుల విరమణ తాత్కాలికమే ? :**

పాకిస్తాన్ బుద్ధి మారదు. కాల్పుల విరమణ తాత్కాలికమేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. పాకిస్తాన్ తన వక్రబుద్ధి మార్చుకోదు. ఎప్పుడు మన దేశంపైనే తనకి కోపం ఎక్కువ. పాకిస్తాన్ ను ఉగ్రవాదులు పరిపాలిస్తున్నారు. వారు చెప్పినట్టే పాకిస్తాన్ ఆర్మీ, పాలకులు మాట వినాలి. కాల్పుల తాత్కాలిక విరమణ అనేది జస్ట్ బూటకం లాంటిది.

**మళ్లీ కాల్పులకు తెగబడిన పాక్ :**

కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్తాన్ మూడు గంటలు కూడా అమలు చేయలేకపోయింది. శనివారం రాత్రి 7: 45 నుంచి మళ్లీ జమ్మూ, పంజాబ్, రాజస్థాన్ సరిహద్దుల్లో కాల్పులు మొదలు పెట్టింది. మన ఆర్మీ పాకిస్తాన్ కు ధీటుగా బదులిస్తోంది. కానీ ముందు అనుకున్నట్లుగానే పాకిస్తాన్ తన వక్రబుద్ధిని ప్రదర్శించింది. కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడిచింది. మన ఆర్మీ రాత్రి 8 నుంచి పాకిస్తాన్ తో మళ్ళీ యుద్ధం తిరిగి మొదలు పెట్టింది. పాకిస్థాన్ నుంచి వస్తున్న డ్రోన్లను కూల్చి వేస్తోంది.

**సింధూర్ 2.0 ఆపరేషన్ పై భారత ఆర్మీ సాక్షాలతో మీడియా సమావేశం :**

ఆపరేషన్ సిందూర్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడమేనని దాంతోపాటు ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న ఉగ్ర స్థావరాలను సైతం ధ్వంసం చేశామని భారత ఆర్మీ ప్రకటించింది. అలాగే భారత ఆర్మీ చేసిన దాడులలో ఇప్పటివరకు సుమారు 100 మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు ఆధారలతో సహా ఆదివారం సాయంత్రం మీడియా సమావేశంలో భారత ఆర్మీ వివరాలు వెల్లడించింది.

**బెలుచిస్తాన్ ఆర్మీ కీలక ప్రకటన :**

పాకిస్తాన్ ప్రభుత్వంలో బెలిచిస్తాన్ ప్రత్యేక దేశంగా ప్రకటించాలని గత కొంతకాలంగా అనేక ఉద్యమాలు చేస్తున్న తరుణంలో తాజాగా భారత ప్రభుత్వం పాక్ ప్రభుత్వంపై దాడులు చేస్తున్న తరుణంలో పాక్ ప్రభుత్వాన్ని ఉగ్రవాద దేశంగా ప్రకటించాలని అంతేకాకుండా పాకిస్తాన్ ఆర్మీపై ప్రత్యక్షంగా దాడులు చేస్తుంది. అంతేకాకుండా పాక్ ప్రభుత్వం నుంచి బెలూచిస్తాన్ ను ప్రత్యేక దేశంగా ప్రకటించేలా సహాయ సహకారాలు అందించాలని భారత ప్రభుత్వానికి ఈ మేరకు అధికారికంగా విజ్ఞప్తి చేసింది. ఈ కాల్పుల నేపథ్యంలో బెలూచిస్తాన్ ప్రకటన భారత్ ప్రభుత్వానికి కలిసి వస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.








# 'వందే జనని భారతి' సంగీత నృత్య నీరాజనం కార్యక్రమం



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సర్వ కళాకారుల సంక్షేమ వేదిక నిర్వహణలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 'వందే జనని భారతి' సంగీత నృత్య నీరాజనం కార్యక్రమం అత్యత్భుతంగా జరిగింది . ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ అక్కనేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ అధ్యక్షులు సాంస్కృతిక బంధు శ్రీ సారిపల్లి కొండలరావు గారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో ప్రతిభ ఉండి గుర్తింపు లేని కళాకారులు ఎందరో ఉన్నారని వారిని వెలుగులోకి తేవాలన్న సదుద్దేశంతో సర్వ కళాకారుల సంక్షేమ వేదిక చేస్తున్న ఈకార్యక్రమం అభినందనీయమని కొనియాడారు . సభాధ్యక్షులు , యువకళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా జాతీయతా భావం పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం సముచితంగా ఉందని నిర్వాహకులను కొనియాడారు . సభాకార్యక్రమంలో తెలంగాణ గర్ల్స్ బెటాలియన్ %చీజజ% సీనియర్ %+జ×% శ్రీమతి సరోజ్ బాల గారు , ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ అఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ బింగి నరేందర్ గౌడ్ గారు , డాక్టర్ మేల్కొడే పార్క్ అధ్యక్షులు శ్రీ భూషణ్ రావు గారు పాల్గొన్నారు . శ్రీ ఆదిమూలం యాదగిరి , శ్రీమతి అయ్యగారి విజయదుర్గ , శ్రీ గంధం ప్రకాష్ లు ఘన సన్మానం అందుకోగా , అనూప్ దాస్ , అనిల్ నందూరి , నాగిని గార్లకు ఆర్థిక సహాయం అందించారు . సభాకార్యక్రమానికి ముందు వందే జనని భారతి సంగీత నృత్య నీరాజం అందరిని ఆకట్టుకుంది . కార్యదర్శి జి . కె . రవిచంద్ర , బెజుగం శ్రీనివాస్ స్వాగతం పలుకగా , అధ్యక్షులు శ్రీ అశోక్ పవార్ , ఉపాధ్యక్షులు శ్రీమతి ఆర్ . కనక దుర్గ , శ్రీ జి . దామోదర్ సభాసమన్వయం చేశారు.

# నల్లగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సేవలో ఎమ్మెల్యే వివేకానంద్





కొంపల్లి, మేజర్ న్యూస్ : 125 – గాజులరామారం డివిజన్ పరిధిలోని నల్లగుట్ట శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ ప్రత్యేక పూజల్లో బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి ప్రాచీన, మహిమాన్విత స్వయంభుగా వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, వాహిద్, శివ నాయక్, ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు ఎ.ఇంద్రసేనా గుప్తా, యాదగిరి, శ్రీరాములు, సురేష్, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఆదివారం మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండా లో గల గిరిజన సంక్షేమ సంఘం భవనంలో ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర నేత్రాలయ ఆసుపత్రి వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య శిబిరాలు దోహదపడతాయని అన్నారు.ఉచిత కంటి వైద్య శిబిరంతో పాటు గుండె సంబంధిత పరీక్షలు, రక్త పరీక్షలు, జనరల్, దంత వైద్యం, బీపీ, షుగర్,గైనకలజీ,ఆర్థో,ఈసీజీ ,ఈ ఎన్ టి , వంటి మొదలగు సేవలు ఒకే చోట ఏర్పాటు చేయడం జరిగినది అని ,పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం చాలా అభినందనియమని అన్నారు.మానవతా దృక్పతం తో ఉచితంగా మందులు పంపిణి చేసి పేదల వద్దకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం గొప్ప విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు, వైద్య సిబ్బంది కాలనీవాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మలక్‌పేట్‌లో గ్రాండ్ జాబ్ ఫెయిర్...



మలక్పేట్, మేజర్ న్యూస్ :మలక్పేట్ ఎమ్మెల్యే ఆహేమద్ బాలల గారి ఆధ్వర్యంలో.... మంగళవారం ఆఫీసర్ మెస్ ఫంక్షన్ హాల్ లో ( గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్ రోడ్ న్యూ మలక్పేట్) జరిగే గ్రాండ్ జాబ్ ఫెయిర్ ( ఉద్యోగ అవకాశాలు) ఈ ప్రోగ్రాం లో యువకులు పాల్గొనాలని, ఉద్యోగుల కోసం ఇది ఒక మంచి అవకాశం అని, యువత తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని అహ్మద్ బలాల గారు యువతకు పిలుపునిచ్చారు. ఐటీ, ఐటీ యేతర, బ్యాంకింగ్, సేల్స్, %ఢ% డిజిటల్ మార్కెటింగ్ ఇంకా ఎన్నో ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని, 10 తరగతి, ఇంటర్మీడియట్, గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డిప్లొమా, బి. టెక్ అన్ని విభాగాలలో మంచి అవకాశాలు ఉన్నాయని అహ్మద్ బాలా గారు చెప్పడం జరిగింది. మంగళవారం (13 మే 2025) ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు సమయం ఉందని, యువత ఈ అవకాశానికి సద్వినియోగం చేసుకోవాలని మలక్పేట్ ఎమ్మెల్యే ఆహేమద్ బాలాల గారు కోరడం జరిగింది.

# తందనాన అంతర్జాతీయ అన్నమాచార్య సంగీత పోటీలు ఘనంగా ప్రారంభం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : ఆగస్టు 31 వరకు ఉచితంగా పేర్ల నమోదు అవకాశం హైదరాబాద్‌లోని అన్నమయ్యపురంలో సాక్షిరూపానంద స్వామిజీ చేతుల మీదుగా 'తందనాన' అన్నమాచార్య అంతర్జాతీయ సంగీత పోటీలు ప్రారంభమయ్యాయి. ఏబీవీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలకు శైలజా కిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 6 ఏళ్లు కిందటి పిల్లల నుంచి పెద్దల వరకు అన్ని వయస్సులవారికి మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. గ్రాండ్ ఫినాలే అక్టోబర్ 8న హైదరాబాద్‌లో జరుగనుంది.

# మాతృభాష మాధుర్యాన్ని భావితరాలకు చాటిచెబుదాం : చలసాని భారతి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : మాతృభాషలోని మాధుర్యాన్ని భావితరాలకు చాటిచెబుదామని ఆదర్శ్ మహిళా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి అన్నారు. ఆదివారం ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 3వ ఫేజ్ కె. పి. హెచ్. బీ లో ఉన్న సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల మధ్య వేడుక జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదర్శ్ మహిళా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి మాట్లాడుతూ ఈ తల్లులందరితో ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, తల్లిని మించిన దైవం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతి, జనరల్ సెక్రటరీ గూడూరు శ్రీలత, జాయింట్ సెక్రటరీ పద్మకాంతి, ఈసీ సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు పంట కాలిపోయిన రైతుకు నష్టపరిహారం అందేల చుస్తాం

- విద్యుత్ షార్ట్ సర్క్యూట్లో కాలిపోయిన చెరుకు పంటను పరిశీలించిన
- ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి
- రూ.2లక్షలకు పైగా నష్ట పోవడం భాదకరం

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (మే 11):** ఇది రైతు ప్రభుత్వం... ఎవరు అధైర్యపడవద్దు... విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి ... జిల్లా కలెక్టర్కు



విషయాన్ని తెలియచేసి, చెరుకు పంట నష్ట పోయిన రైతుకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. అదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో విద్యుత్ షార్ట్ సర్క్యుట్తో కాలిపోయిన రైతు జితేందర్ రెడ్డి మూడున్నర ఎరకాల చెరుకు పంటను మహేందర్ రెడ్డి పరిశీలించారు. రైతు జితేందర్ రెడ్డి కి అధైర్య పడవద్దని తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హామి ఇచ్చారు. అనంతరం తాండూరు ట్రాన్స్- కో డీఈఈ భాను ప్రకాష్ మాట్లాడి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేల చర్యలు తీసుకుంటానన్నారు. పంట పోలాల్లో వ్రేలాడుతున్న వైర్లను వెంటనే మరమ్మత్తులు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. రైతులు విద్యుత్ సమస్యల పై పిర్యాదులు చేస్తే వెంటనే పరిష్కరించాలన్నారు. ఇది రైతు ప్రభుత్వం రైతులకు ఎల్లా వేళల అండగా నిలుస్తామన్నారు. చెరుకు పంట కాలి పోయిన రైతు జితేందర్రెడ్డికి తప్పకుండా ఆదుకుంటామని తెలియచేశారు. చేతికి వచ్చిన పంటలు కండ్ల ముందు కాలిపోవడం రైతుకు పట్టని నష్టమన్నారు. సుమారు రూ.2లక్షలకు పైగా నష్టపోవడం భాదకరమన్నారు. అంతేగాకుండా విద్యుత్ మోటార్, కేబుల్ వైర్, సర్వీస్ వైరు కూడ పూర్తిగా కాలిపోయిందని రైతు తెలియచేశారు. ఇప్పటి కైన ఉన్నతాధికారులు స్పందించి పంట పోలాల్లో వ్రేలాడుతున్న కరెంటు వైర్లను మరమ్మత్తులు చేయించాలని పలువురు రైతులు మహేందర్రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మహేందర్రెడ్డి తప్పకుండా సమస్య సరిష్కరించేల చర్యలు తీసుకుంటానన్నారు. వారితో పాటు రాష్ట్ర నాయకుడు కరుణం పురుషోత్తమరావు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు దాసరి నర్సిములు, మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు బలవంతురెడ్డి, మండల మైనార్టీ నాయకులు ఆజంఖాన్, శిబి రైతులు బ్యాగరి నర్సప్పతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టెపు రాంఘవేందర్ కుటుంబాన్ని పరమార్శించిన

## -ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (మే 11):**

పెద్దేముల్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు చిట్టెపు ప్రకాష్ రెడ్డి తల్లి చిట్టెపు లక్ష్మమ్మ శనివారం స్వగ్రామంలో మృతి చెందటంతో అదివారం ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డివారి కుంటుబాన్ని పరమార్శించాడు. చిట్టెపు ప్రకాష్ రెడ్డి కుమారులైన చిట్టెపు రాఘవేందర్ రెడ్డి, చిట్టెపు శ్రీకాంత్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి అదధైర్యపడవద్దని తప్పకుండా అండగా ఉంటామన్నారు. ప్రకాష్రెడ్డి పార్టీకి ఎంతో కృషి చేశారని, ఆయన సేవలు నేటికి మరువలేమన్నారు. తన ప్రగాడ సానుభూతిని తేల్పి చిట్టెపు లక్ష్మమ్మ ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాధించాలని ఆకాక్షించారు. వారితో పాటు పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బుజ్జమ్మ, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్రెడ్డి, పెద్దేముల్ మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు బలవంతురెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కిష్టనావు, పెద్దేముల్ మాజీ సర్పంచ్ ఎర్ర బాలప్ప, పంచాయతి మాజీ వార్డు సభ్యుడు కుమ్మరి విరల్, నహీం, నర్సిములుతో పాటు ఎర్రరవి, కందనెల్లితండా కాంగ్రెస్ నాయకుడు విజయ్నాయక్తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియులకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందచే సిన -పెద్దేముల్ పిఏసీఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( మే 11):**

పెద్దేముల్ మండల కేంద్రంలో (పెద్ద కుర్వ) బీర్గల సర్సయ్య అదివారం ఉదయం అకస్మాత్తుగ నిద్రలోనే మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ ద్యావని విష్ణు వర్ధన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరమార్శించారు. వారితో గ్రామ పెద్దలు జితేందర్రెడ్డి, దాసరి నర్సిములుతో పాటు పలువురు ఉన్నారు. వారి అంత్యక్రియులకు విష్ణువర్ధన్ రెడ్డి రూ. 5వేల నగదును వారి కుటుంబ -సభ్యులకు అందచేశారు. బీర్గల నర్సయ్య గ్రామంలో పది మందిలో కలుపుకపోయో వ్యక్తి అని వారి మరణం తీరని లోటన్నారు. తప్పకుండా వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానన్నారు. తన ప్రగాడ సానుభూతిని తేల్చి బీర్గల నర్సయ్య ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాధించాలని అకాక్షించారు. వారితో పాటు పలువురు గ్రామస్థులు ఉన్నారు.